ఘనంగా వారాహి ఉత్సవాలు

చండీపీఠంలో జరిగిన వారాహి ఉత్సవాల్లో భక్తులు

దేవరుప్పుల, జూలై 21: మండల కేంద్రంలోని చండీ పరమేశ్వరి పీఠంలో పక్షం రోజులుగా పీఠాధిపతి అవసరాల ప్రసాదశర్మ నేతృత్వంలో వారాహి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆషాఢ శుద్ధ పౌర్ణమి నుంచి జరుగుతున్న వారాహి ఉత్సవాలు నేడు పౌర్ణమితో ముగుస్తుండగా, అమ్మవారికి అభిషేకాలు, వారాహి మూలమంత్ర హోమాలు జరిగాయి. అమ్మ వారికి శాకంబరీ అలంకరణలో ప్రత్యేక పూజలు చేశారు. హోమంతోపాటు గురుపౌర్ణమి వేడుకలకు కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి హాజరై యాగ పూర్ణాహుతి నిర్వహించారు. వారాహి ఉత్సవాలు నిర్వహించిన పీఠాధిపతి ప్రసాదశర్మ-సత్యవాణి దంపతులను ఆమె సత్కరించి ఆశీర్వచనం పొందారు

నిరంతర కృషితో లక్ష్యాలు సాధించాలి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

జనగామ, జూలై 21 (నమస్తే తెలంగాణ) : విద్యార్థులు నిరంతరం కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఆయన విద్యార్థులతో సమావేశమయ్యారు. హెచ్ఎం శంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆరో తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం తమ పాఠ్యాంశాలను చక్కగా చదువుకుంటూ వెళ్తే 10వ తరగతి వెళ్లేసరికి మంచి ఫలితాలను సాధించగలరని సూచించారు. పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే 10 జీపీఏ సాధించే అవకాశం ఉందన్నారు. అనంతరం 10 జీపీఏ సాధించిన విద్యార్థి, ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాఠశాలకు పూర్తి స్థాయి భవన నిర్మాణం చేపట్టాలని ఆప్సి చైర్మన్ రహత్ సుల్తానా, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్సీకి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో భక్తుల పూజలు

ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

పాలకుర్తి, జూలై 21: స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి క్షేత్రగిరి క్షేత్రంలో కొలువు దీరిన చండిక అమ్మవారి ఆలయంలో పార్వతిదేవి శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజు ఆదివారం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకంతో విశేష అలంకరణ చేశారు. మూడు క్వింటాళ్ల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని అలంకరించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. క్షీరగిరి క్షేత్రంలో గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, సునిల్, మత్తగజం నాగరాజు, వరంగల్ భద్రకాళి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వల్మిడి ఆలయం వద్ద భక్తులు

వల్మిడిలో భక్తుల పూజలు

గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని వల్మిడి సీతారాచంద్రస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలోని సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

CHANGE OF NAME
I, VINJAMURI UMA (Old name), W/o: VAKULABHARANAM SRINIVAS, Resident of H.no: 1-7-495, APHB Colony, Subedari, Hanamkonda, Telangana, 506001. I have changed my name as VAKULABHARANAM UMA, W/o: VAKULABHARANAM SRINIVAS for all purposes.

CHANGE OF NAME
I, CHANDRA SEKHAR KANNA (Old name), S/o: KANNA HARINATH RAO, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA CHANDRA SHEKHAR S/o: KANNA HARINATH RAO for all purposes.

CHANGE OF NAME
I, N NEERAJA (Old name), W/o: KANNA CHANDRA SEKHAR, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA NEERAJA W/o: KANNA CHANDRA SHEKHAR for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రంగప్ప చెరువును పరిశీలిస్తున్న జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్

ముసురుకుంది..

- జిల్లాలో ఎడతెరిపిలేని వాన
- సగటు వర్షపాతం 18.0 మిల్లీమీటర్లు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

జనగామ, జూలై 21 (నమస్తే తెలంగాణ) : ముసురుకుతోడు ఎడతెరిపి లేని జల్లులతో జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మెట్ట పంటలకు జీవం పోసినట్లయింది. శనివారంతో పోలిస్తే ఆదివారం మోస్తరు నుంచి కొన్నిచోట్ల భారీ వర్షపాతం నమోదైంది. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో పెద్ద వర్షం పడితే వరి నాట్లు ముమ్మ రం కానున్నాయి. జిల్లాలో ఆదివా రం సగ టు వర్షపాతం 18.0 మిల్లీమీటర్లు కాగా, అ త్య ధికంగా చిల్పూరు మండలం లో 32.4 మి.మీ, అత్యల్పంగా నర్మెట మండలంలో 2.2 మిల్లీ మీటర్లు నమోదైంది. జిల్లా వ్యా ప్తంగా 215.8 మి.మీ వర్షం కురిసిందని అ ధికారులు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ పరిధిలోని చిల్పూరు, జఫర్‌గఢ్, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. పాలకుర్తి, దేవరుప్పుల, జనగామ, లింగాలఘనపురం మండలాల్లో మోస్తరు వర్షం పడింది. తరిగొప్పుల, రఘునాథపల్లి, నర్మెట, బచ్చన్నపేట, కొడకండ్ల మండలాల్లో మోస్తరు జల్లులు పడుతున్నాయి.

ముందు జాగ్రత్తలు తీసుకున్నాం : కలెక్టర్

జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజలకు సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాకపోయినా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూంలో టోల్ ఫ్రీ నంబర్ 905 23 08621ను ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో వరదల కారణం గా ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువు కట్టలు, కుంటలు తెగిపోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిండి న చెరువులపై నీటిపారుదల, రెవెన్యూశాఖల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వరదలతో వాగులు, వంకలు పొర్లుతుండడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటివి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సిబ్బందికి విధులు కేటాయిస్తూ ప్రజలను అటువైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రతి ప్రాంతంపై అధికారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు వరదలపై అవగాహన కల్పించాలని, అవసరమైన చోట హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి వాటిని ప్రజలు ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో వ్యాధులు ప్రబలకుండా, శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఆదివారం వర్షపాతం

మండలం	వర్షపాతం మి.మీ
తరిగొప్పుల	10.2
చిల్పూరు	32.4
జఫరగఢ్	29.4
స్టేషన్‌ఘన్‌పూర్	30.2
రఘునాథపల్లి	13.4
నర్మెట	2.2
జనగామ	16.4
లింగాలఘనపురం	14.2
దేవరుప్పుల	18.4
పాలకుర్తి	19.6
కొడకండ్ల	13.8
జిల్లాలో వర్షపాతం	**215.8**
సగటు వర్షపాతం	**18.0**

'రైతుబీమా'కు దరఖాస్తు చేసుకోవాలి : ఏవో

రఘునాథపల్లి, జూలై 21: వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు రైతు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత జూన్ 28 వరకు పట్టాలు చేసుకున్న రైతులు, పట్టాదారు పాస్‌పుస్తకం కలిగి ఉండి బీమా చేసుకోని వారు వచ్చే నెల 5వరకు తమ పేర్లను నమోదు చేయించాలని ఆయన సూచించారు. నామిని మృతి చెందినా, పట్టాదారు పాస్‌పుస్తకంలో ఏవేని పొరపాట్లు ఉన్నా సరిచేసుకోవాలన్నారు. 14 ఆగస్టు 1965 నుంచి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతుబీమాకు అర్హులని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆధార్‌కార్డులో 18నుంచి 59 ఏళ్లున్న రైతులకు బీమా వర్తిస్తుందన్నారు.

హామీలు అమలుపై సీఎం ప్రకటన చేయాలి

సంపత్

రఘునాథపల్లి, జూలై 21: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై సీఎం రేవంత్‌రెడ్డి ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నర్ర సంపత్ (జంపయ్య) డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు అనేక హామీలిచ్చారని తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ఇంటి స్థలంతోపాటు ఆర్థిక వనరులు సమకూర్చాలని సంపత్ కోరారు.

హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

వరంగల్ ఎంపీ కావ్యకు చిన్నపెండ్యాల వాసుల వినతి

కావ్యకు వినతిపత్రం ఇస్తున్న చిన్నపెండ్యాల గ్రామస్తులు

చిల్పూరు, జూలై 21 : మండలంలోని చిన్నపెండ్యాల హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్యను స్థానికులు కోరారు. ఈ మేరకు ఆదివారం హనుమకొండలో కావ్యను గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందించారు. హైదరాబాద్-వరంగల్ హైవేపై చిన్నపెండ్యాల నుంచి స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, వేలేరు, తరిగొప్పుల మండలాలకు నిత్యం వేలాది మంది రాకపోకలు కొనసాగిస్తారని తెలిపారు. ఫుట్ ఓవర్‌బ్రిడ్జి లేకపోవడంతో హైవేను దాటుతున్నప్పుడు అనేకమంది ప్రమాదాలకు గురై మృతి చెందారని గుర్తు చేశారు. చిన్నపెండ్యాలలో ఫుట్‌ఓవర్‌బ్రిడ్జితో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, చిల్పూరు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్, నాయకులు భిక్షపతి, రాజ్‌కుమార్,బుచ్చికొమురయ్య, ఇలందుల్ల హరిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ వెలుగులకు అడ్డంకులు

- స్తంభాలకు అల్లుకున్న పిచ్చితీగలు
- పట్టించుకోని విద్యుత్ అధికారులు

రఘునాథపల్లి : కోమల్లలోని విద్యుత్ స్తంభానికి అల్లుకున్న చెట్ల తీగలు

జనగామ రూరల్ : సిద్దెంకి గ్రామంలో..

రఘునాథపల్లి/జనగామ రూరల్, జూలై 21 : విద్యుత్ వెలుగులకు పలు గ్రామాల్లో అవాంతరాలు నెలకొన్నాయి. వీధుల్లో స్తంభాల లైట్లు వెలుగకపోగా, మరికొన్ని చోట్ల పిచ్చిచెట్లు అల్లుకుపోవడంతో అంధకారం ఏర్పడుతున్నది. వివరాల్లోకి వెళ్తే.. రఘునాథపల్లి, జనగామ మండలాల్లోని పలు గ్రామాల్లో వీధి దీపాలకు అడ్డంకులు నెలకొన్నాయి. విద్యుత్ స్తంభాల చుట్టూ పిచ్చితీగలు అల్లుకుపోయాయి. వర్షాకాలం సీజన్ కావడంతో ఇవి మరింతగా విస్తరించి వీధి లైట్లకు అడ్డుగా మారాయి. రాత్రి వేళల్లో విద్యుత్ వెలుగులకు పిచ్చితీగలు అడ్డంకిగా ఉండడంతో అంధకారం నెలకొంటున్నది. కోమల్లలోని 2వ వార్డు కచ్చీర్ సమీపంలోని కిష్టయ్య ఇంటి వద్ద ఉన్న స్తంభానికి పిచ్చితీగలు అల్లుకున్నాయి. రాత్రివేళ విద్యుత్ వెలుగులు కనిపించకపోవడంతో ఆ ప్రదేశం చీకటిమయంగా మారుతున్నది. సాయంత్రం తర్వాత రైతులు, ఇతరులు ఈ ప్రాంతం నుంచి ఎవరైనా బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఈ ప్రదేశంలోనే స్థానికులు పండగలను నిర్వహిస్తారు. విద్యుత్ స్తంభాల నుంచి వెలుగు ఇటువైపు రాకుండా పిచ్చిచెట్లు అడ్డుపడుతున్నాయి. మరోవైపు జనగామ మండలం సిద్దెంకి కురుమ వార్డులోని విద్యుత్ పోల్‌కు పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి. మరోవైపు కరెంట్ తీగలకు రావి చెట్టు కొమ్మలు తగులుతుండడంతో తరచూ మంటలు వస్తున్నాయని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్తంభాలకు అల్లుకున్న పిచ్చితీగలను తొలగించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ తీగలకు తగులతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచిస్తున్నారు. లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆలయానికి విరాళం అందజేస్తున్న భక్తుడు

జీడికల్ ఆలయానికి రూ.2 లక్షల విరాళం

లింగాలఘనపురం, జూలై 21 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని జీడికల్ సీతారామచంద్ర స్వామి ఆలయానికి ఇదే గ్రామానికి చెందిన దంపతులు రూ.2లక్షల విరాళం అందించారు. ఈ మేరకు జీడికల్‌కు చెందిన శ్రీమాన్ ఆత్తన్ మంజుల-రామానుజా చార్యులు(ప్రస్తుతం యూఎస్ఏ) దంపతులు విరాళాన్ని అందించారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా ఉపేందర్

దేవరుప్పుల, జూలై 21: ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా కామారెడ్డిగూడేనికి చెందిన కొంగరి ఉపేందర్‌ను నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రాన్ని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, నాయకులు ఓడపల్లి రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుమలు నాగరాజు, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి మాసంపల్లి సాత్విక్, ఓడపల్లి పూర్ణ పాల్గొన్నారు

బచ్చన్నపేటలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

బచ్చన్నపేట, జూలై 21 : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారి కొమురవెల్లి దేవస్థానానికి వచ్చిన తీన్మార్ మల్లన్నను ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు కలిశారు. ఈ మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేశ్‌తో నాయకులు మల్లన్నను కలిసి పూలమాలతో సన్మానించారు. బచ్చన్నపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, కొడవటూరు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు తుప్పతి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో మంద దిలీప్, వీరస్వామి, ప్రవీణ్, సునీల్, యాకన్న పాల్గొన్నారు.

గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి..

మండలంలోని గోపాల్‌నగర్ ప్రభుత్వ భూమి సర్వే నంబరు 174లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి వినతి పత్రం అందించారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయించాలన్నారు. బెల్లంకొండ వెంకటేశ్, రామగళ్ల అశోక్, బాలరాజు, సమ్మయ్య, కనకయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి..

జనగామ, జూలై 21 (నమస్తే తెలంగాణ) : జనగామలోని ఎల్ఐసీ కార్యాలయం బస్‌సెంటర్ వద్ద ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. కొద్ది రోజులుగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంతంలో ఇతడు తిరిగేవాడని పోలీసులు తెలిపారు. తాను నల్లగొండ ప్రాంతానికి చెందిన వాడినని అతడు స్థానికులకు చెప్పేవాడని పేర్కొన్నారు. వివరాలు తెలిసిన వారు జనగామ పోలీస్‌స్టేషన్‌లో 87126 85202 ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

బమ్మెరలో గురువులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

పాలకుర్తి, జూలై 21: మండలంలోని బమ్మెరకు చెందిన 2005-2006 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కలుసుకున్నారు. చిన్ననాటి మదుర జ్ఞాపకాలను నెమరువేసుకుని ఒకరికొరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాడు పాఠాలు చెప్పిన గురువులను సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి చేయూతనందిస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో రెండు పశువులు మృతి

పాలకుర్తి/చిల్పూరు, జూలై 21: విద్యుత్ షాక్‌తో వేర్వేరుచోట్ల రెండు పశువులు మృతి చెందాయి. పాలకుర్తి మండలం విస్నూరుకు చెందిన పెద్దజోగు యాదగిరికి చెందిన ఆవు ఆదివారం విద్యుత్ స్తంభానికి తగిలి షాక్‌తో మృతి చెందింది. దీంతో రూ.60 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపారు. మరోవైపు చిల్పూరు మండలం నష్కల్‌లో గుర్రాల రాజుకు చెందిన ఎడుమేత కోసం పొలంలోకి వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ తగిలి షాక్‌తో మృతి చెందింది. దీంతో రూ.లక్ష నష్టం జరిగిందదని రైతు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

పద్మారావుగౌడ్‌ను సత్కరించిన శ్రీకాంత్‌గౌడ్

పద్మారావుగౌడ్‌ను సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

దేవరుప్పుల, జూలై 21: సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావుగౌడ్‌ను మండలంలోని పెదమడూరుకు చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆదివారం సత్కరించారు. పద్మారావు ఆహ్వానం మేరకు లష్కర్ బోనాల పండుగకు కుటుంబ సభ్యులతో వెళ్లిన శ్రీకాంత్ గౌడ్ ఆయనను సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి దర్శనం అనంతరం విందుకు హాజరై పద్మారావుగౌడ్ ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఆయన వెంట సతీమణి రమాదేవి, కూతుళ్లు నక్షత్ర, వితార ఉన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

గురుపౌర్ణమి వేడుకల్లో భక్తులు

నర్మెట, జూలై 21 : మండల కేంద్రంతో అన్ని గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలను ఔ ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అసౌకర్యం లేకుండా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు తెలిపారు.

చౌడారం పాఠశాలకు బెంచీలు ఇస్తున్న తీన్మార్ మల్లన్న

చౌడారం పాఠశాలకు బెంచీలు వితరణ

జనగామ, జూలై 21 (నమస్తే తెలంగాణ) : జనగామ మండలం చౌడారం ప్రాథమిక పాఠశాలకు ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధునాతన బెంచీలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాప్‌రెడ్డితో కలిసి పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పాఠశాలకు తాగునీటి సౌకర్యం కోసం వాటర్ ప్లాంట్, హైస్కూల్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్యగౌడ్, నాయకులు సలెంద్ర మహేశ్వరి శ్రీనివాస్, కాసర్ల నాగయ్య, వెంకటేశ్,కర్ల శ్రీకాంత్‌రెడ్డి, కాసాని రాజు, రాజబోయిన రాజు, కర్ల సైరన్‌రెడ్డి, సాంబరాజు ఆనందం, కృష్ణంరాజు, మనోహర్, వ్యాసారపు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న శ్రీధర్‌రావు

నూతన వధూవరులకు ఆశీర్వాదం

చిల్పూరు, జూలై 21 : మండల కేంద్రానికి చెందిన గాదె శేఖర్-ఝాన్సీ వివాహం ఆదివారం స్థానిక బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ కల్యాణ మండపంలో జరిగింది. వివాహానికి ముఖ్యఅతిథిగా ఆలయ శాశ్వత దాత, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు మోహనాచారి, మర్రి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 21 : మద్యం మత్తులో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఏఎస్సై రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్‌ఘన్‌పూర్‌కు కొలిపాక సారయ్య (56) కొన్నేళ్లుగా మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన సారయ్య శనివారం రాత్రి వరకు రాలేదు. ఆదివారం ఉదయం ఆర్డీవో కార్యాలయం సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా అప్పటికే సారయ్య మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రాజమౌళి తెలిపారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న సారంగపాణి

చికిత్స పొందుతూ రైతు మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 21 : మండలంలోని చాగల్లుకు చెందిన రైతు చేపూరి యాదగిరి(60) దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేపూరి యాదగిరికి శనివారం గుండెపోటు రావడంతో వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ అదే రాత్రి మృతి చెందాడు. మృతదేహాన్ని మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.2 వేలు సాయం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులను చేపూరి కుమార్, చేపూరి ప్రభాకర్, ఆకుల నాగరాజు, ఐలపాక శ్రీనివాస్, పొన్న రాజేశ్, చేపూరి రాజశేఖర్, ఆకుల నర్సింగం పరామర్శించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రఘునాథపల్లి, జూలై 21 : మండలంలోని గోవర్ధనగిరికి చెందిన గొడుగు గోనయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న 1994-95 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం రూ.32 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ